ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 01 జూన్, 2026 | పేజీలు :06

## పంట వ్యర్థాలను తగలబెట్టవద్దు

### నిర్లక్ష్యపు నిప్పుతో ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం

### ఎస్ఐ రాహుల్ రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల భూమిలోని సారవంతమైన నేలలు దెబ్బతినడమే కాకుండా, పంటకు మేలు చేసే బ్యాక్టీరియా నశిస్తుందని,ఈ మేరకు ఎల్లారెడ్డి పేట మండల ప్రజలకు, రైతులకు యస్ ఐ గారు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ నిప్పు వల్ల ఇతర రైతుల పొలాలు, విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, పైపులైన్లు కాలిపోవడమే కాకుండా, ప్రాణనష్టం జరిగితే సంబంధిత వ్యక్తులపై నాన్–బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల వెంకటాపూర్,బొప్పాపూర్,బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో వరి పొలంలో గడ్డికి నిప్పు పెట్టడం వలన కొంత నష్టం జరిగిందని తెలిపినారు. కావున, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యర్థాలను తగలబెట్టకుండా, వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఎస్సై రాహుల్ రెడ్డి కోరారు.

## ఉద్యోగుల సమ్మతి లేకుండా వేతనాల్లో

# 15శాతం కోత అన్యాయం

### ఉపాధ్యాయ సంఘాల ధ్వజం

| DEDUCTIONS | |
|---|---|
| Employee Health Scheme | 1065.00 |
| ZP GPF | 4000.00 |
| GIS Ins Fund | 60.00 |
| Professional Tax | 200.00 |
| TGLI Subscription | 2500.00 |
| INCOME TAX | 3000.00 |

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమ్మతి లేకుండా కనీస విధివిధానాలు ప్రకటించకుండా జూన్ నెల వేతనాల నుంచి 15శాతం ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ విరాళం పేరిట నగదు కోత విధించడాన్ని నిజామాబాద్ జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఎస్టీటియు, పీఆర్టీయు జిల్లా శాఖలు ఈ అనాలోచిత నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులను నిలదీశాయి.

**నిబంధనలు లేవు.. కార్డులు లేవు.. కోతలెందుకు..?**

**ఎస్టీటియు:** ఈ సందర్భంగా ఎస్టీటియు నిజామాబాద్ జిల్లా శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈహెచ్ఎస్ కోసం ఇంత వరకు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేదని, ఫైనల్ సబ్మిషన్లు కాలేదని, కనీసం హెల్త్ కార్డులు కూడా జారీ చేయలేదని మండిపడ్డారు. ఏ హాస్పిటల్‌లో చికిత్స పొందాలో లిస్ట్ ఇవ్వకుండా, ఎంత అమౌంట్ ఖర్చవుతుందో నిర్ధారించకుండా జీతాల్లో కోత విధించడం పూర్తిగా అసంబద్ధమని వారు పేర్కొన్నారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైన వారి విషయంలో కూడా ఇద్దరి ఖాతాల నుంచి నగదు కట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దొంగచాటుగా డిడక్షన్లు చేయడం దారుణం..పీఆర్టీయు**

మరోవైపు పీఆర్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి మోహన్ రెడ్డి, గంగొని కిషన్ మాట్లాడుతూ.. ఏ విధమైన ట్రస్ట్ ఏర్పాటు చేయకుండా, స్పష్టమైన గైడ్ లైన్స్ లేకుండా ఉద్యోగుల సొమ్మును కట్ చేసి ప్రభుత్వ అవసరాలకు వాడుకోవడం సరికాదని విమర్శించారు. ఉద్యోగులు ఆమోదం లేకుండా, దొంగచాటుగా డిడక్షన్ చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రస్తుతం కట్ చేసిన పైసలు ఎవరి అకౌంట్లోకి వెళ్లాయి..? దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు..? అని వారు ప్రశ్నించారు.

**ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి. ఎస్టీ–యూటీఎస్:** ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ప్రవేశ పెడుతున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు ఇంకా ఖరారు కాకముందే ఉద్యోగుల మే నెల వేతనాల నుంచి 15శాతం చందా మినహాయింపు చేపట్టడాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ తీవ్రంగా ఖండిస్తుందని ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు చీమల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎఎస్ ధర్మేందర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ ఉత్తర్వుల ప్రకారం డిడక్షన్ చేసిందో ప్రశ్నించింది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియ ఇంకా 50శాతం కూడా పూర్తి కాలేదని, ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో తరచూ మార్పులు జరుగుతుండటంతో అనేక మంది ఉద్యోగులు ఇంకా పూర్తి వివరాలు నమోదు చేయలేకపోయారన్నారు. కుటుంబ సభ్యుల అర్హత, భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే చందా మినహాయింపు విధానం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదని అన్నారు. లేని పక్షంలో క్షేత్రస్థాయిలో తీవ్ర నిరసనలు తప్పవని ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరించాయి.

**ప్రభుత్వానికి ఎమ్మెల్సీకి విన్నపం...**

ఈ సమస్యపై ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి రాష్ట్ర సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, బిక్షం గౌడ్‌లకు జిల్లా శాఖ విన్నవించింది. అధికారులు స్పందించి వెంటనే ఈ నిర్బంధ డిడక్షన్‌ను నిలిపివేయాలని, పూర్తి స్థాయి విధివిధానాలు ప్రకటించి కార్డులు డౌన్‌లోడ్ చేసుకున్న తరువాతే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన 'ఆల్ఫోర్స్' విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని మొలంగూర్ గ్రామ శివారులో ఆదివారం వివిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి పోటిల విజేతలకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. మండలంలోని మొలంగూర్ శివారులో వేసవి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రికెట్ జట్టుకు మాజీ జడ్పీటిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆల్ఫోర్ విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్ రెడ్డి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, మార్కెట్ కమీటి వైస్ చైర్మెన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పుగల్ల మల్లరెడ్డి, క్రీడకారులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** రైతు బాంధవుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని ధాన్యం కొనుగోల్ల విషయంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చేస్తున్న ఆరోపనలు పూర్తిగా అర్థరహితమని గంగాధర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ అన్నారు. ఆదివారం గంగాధర ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రైతుల పేరుతో చొప్పదండి నియోజకవర్గంలో చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, రైతుల ముసుగులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా బిఆర్ఎస్ నాయకులు డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించినందుకే చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ కొనుగోలు కేంద్రం నడిపిస్తున్న మహిలపై దుర్భాశలాడితే ఏ ప్రభుత్వంలోనైనా చర్యలు తప్పవని దీనికి రాజకీయ రంగు పూయడం సిగ్గుచేటని అన్నారు. చట్టాన్ని గౌరవించకుండా పోలీసులపై ఒత్తిడి తేవాలని చూడడం సుంకె రవిశంకర్ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందని పూడూరు, ఆర్నకొండలో ధర్నా చేస్తే ఎవరినీ అరెస్ట్ చేయలేదని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులను రోడ్లపై ఏడిపించిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. నాడు వడ్లు కొనకపోతే ప్రశ్నించిన రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన చరిత్రను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. సొంత పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయించి పోలీసులచే కొట్టించిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గంగాధర మండలంలో నిరంతరాయంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల ఇబ్బందులను తొలగిస్తున్నారని ఆయనపై చౌకబారు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచులు వేముల భాస్కర్, లింగాల లింగయ్య, రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, దీకొండ మధు, గుండవేణి తిరుపతి, ఆరే రాజశేఖర్, కొల్లిపాక మల్లేశం, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో సృజనాత్మకతకు వేదికగా డ్రాయింట్ పోటీలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ లోని ప్రముఖ ఆభరణలా సంస్థ కిస్నా డైమండ్స్ అండ్ జ్యూవల్లరీ ఆధ్వర్యంలో పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను శని, ఆదివారం రెండు రోజులపాటు నిర్వహించగా నగరంలోని పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు ప్రకృతి, పర్యావరణం, భారతీయ సంస్కృతి, చారిత్రక కట్టడాలు వంటి విభిన్న అంశాలపై అందమైన చిత్రాలను ఆవిష్కరించారు. పిల్లల ఊహాశక్తి రంగల వినియోగం వారి సృజనాత్మకత ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు సాయివరుణ్, సాయికృష్ణలు మాట్లాడుతూ విద్యతో పాటు కళల పట్ల పిల్లల్లో ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి పోటీలు చిన్నారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచడమే కాకుండా వారి ప్రతిభను సమాజానికి పరిచయం చేసే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కిస్నా సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని చిన్నారులను అభినందించారు.



## బాసర ఐఐటికి ఎంపికైన విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి బాసర ఐఐటీకి ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఆదివారం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి బాసర ఐఐటీకి సిరిపురం స్నేహలత. సూర హర్షిని గరిపెల్లి ప్రణవి. ఈ ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు అంతేకాకుండా నారాయణపూర్ సేవా సమితి విద్యార్థులకు ఎన్నో రకాల సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు ఈ విద్యార్థినులకు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి వార్డు సభ్యులు షేక్ సమ్మద్ దివ్యభారతి. రవి సాయి. కృష్ణ గౌడ్. బాలు నాయకులు మహేందర్ దొమ్మాటి రాజు జెల్ల గణేష్. పరుశరాములు పాల్గొన్నారు

## క్రీడలకు ప్రోత్సాహం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రాచర్ల గొల్లపల్లి గ్రామంలో అండర్–19 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని యువ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు గొర్రె మల్లేష్ యాదవ్, పెండాల సంతోష్, మహమ్మద్ జబ్బార్, డీలర్ చంద్రం & స్కైలాబ్ పాల్గొన్నారు. అలాగే యువకులు పొన్నాల వెంకటేష్, జొన్న కంటి శ్రీధర్, కొండ సాయి సృజన్ సాయి మరియు ఇతర యువకులు పెద్ద ఎత్తున హాజరై టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. రాచర్ల గొల్లపల్లి అండర్–19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త పాఠ్యాంశాలతో డిగ్రీ కోర్సులను బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కొత్త పాఠ్యాంశాలతో డిగ్రీ కోర్సులను బలోపేతం చేయాలని ఆచార్య బాల కిష్టారెడ్డి అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయ అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో డిగ్రీలో కొత్త సిలబస్, కోర్సుల రూపకల్పన అవగాహన కార్యక్రమం రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉన్నత మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో మేలైన విద్యను అభ్యసించడం కోసం నూతన సిలబస్, నూతన పాఠ్యాంశాలను తయారు చేసుకోవాలని రానున్న విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను తీసుకొస్తున్నామని అవి ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి పరిశ్రమలకు విద్యాలయాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతాయని అన్నారు. ఇంటర్న్‌షిప్‌తో సాంకేతికతను వగాహనను పెంచుకునే విధంగా కోర్సులను డిజైన్ చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చాలా ఉద్యోగాలు నైపుణ్యానికి, అర్ధ నైపుణ్యానికి సంబంధించి సూపర్ స్కిల్ ను నేర్చుకోవాల్సిన అవసరాలు ఏర్పడుతున్నాయని యువత నూతన నైపుణ్యాలను, కొత్త కోర్సులను రూప కల్పన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అకాడమిక్ ఆడిట్ సంచాలకులు డా.సరసిజ, కరీంనగర్ జిల్లా డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం బాధ్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, సోషల్, ట్రైబల్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అధ్యాపకులు, శాతావాహన విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా.సురేశ్ కుమార్, డీన్ సిడిసి డా.జాఫర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## డిడిఎన్ అర్చకుల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/కొనరావుపేట్/వేములవాడ :** దూప దీప నైవేద్య అర్చక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గము కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామం లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు ఆంజనేయ శర్మ తెలియజేశారు. అధ్యక్షులుగా మరింగంటి కొండమాచార్యులు, ఉపాధ్యక్షులుగా శ్రీ పెరంబదూర్ సత్యనారాయణ, దేశాయి నాయక్, ప్రధాన కార్యదర్శి గా పరంకుశం రమేష్, సహాయ కార్యదర్శిగా గొంగళ్ల రవికుమార్, కోశాధికారిగా కె.వి.ఆర్ చార్యులు, ప్రచార కార్యదర్శిగా గొంగళ్ల ఉమాశంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండమాచార్యులు మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్ మాట్లాడుతూ అర్చకుల ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనమని అడిగితే కేసులు పెట్టిస్తారా?



**ప్రజాపక్షం/గంగాధర :** రైతుల తమ ధాన్యం కొనుగోలు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించినందుకు వారిపై కేసులు నమోదు చేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగాధర ఎస్ఐ వంశీకృష్ణతో జరిగిన సంభాషణలో రైతులపై నమోదైన కేసుల విషయంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ వడ్లు కొనుగోలు చేయాలని అడిగిన రైతులను నేరస్థులుగా చూడడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సమక్షంలోనే సీపీతో మాట్లాడినట్లు సుంకె రవిశంకర్ తెలిపారు. రైతులపై నమోదైన కేసుల విషయంలో స్పందించిన సీపీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూస్తామని రిమాండ్ వరకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు వెల్లడించారు. రైతులు కలెక్టర్, సీపీ, ఎమ్మెల్యే సమక్షంలో ధాన్యం కొనుగోలు ఎప్పుడు జరుగుతుందని అడిగినందుకే కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదులపైనా సమానంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చట్టం అందరికీ ఒకేవిధంగా ఉండాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సమస్య తీవ్రంగా ఉన్న సమయంలో రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందని హెచ్చరించారు. రైతులను వేధించే చర్యలు కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అవసరమైతే కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అవుతామని స్పష్టం చేశారు. రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయడంతోపాటు ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట బిఆఎస్ నాయకులు ఉన్నారు.

## చురుగ్గా సాగుతున్న శ్రీ పెద్దమ్మ ఆలయ నిర్మాణ పనులు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మతల్లి తల్లి ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండగా ఆదివారం దేవాలయం నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్ యాదవ్,స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ లు ముదిరాజ్ కులస్తులతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు గాడిచర్ల రమేశ్,నీర్ల రవీందర్,నిరటి రవి, కారుపాకల కనకయ్య, కారుపాకల సంపత్,కలవేన రాయమల్లు,నరెడ్ల శ్రీనివాస్,నరెడ్ల దేవేందర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంపత్,గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ బాబుగౌడ్,తో పాటు ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరణించిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఇటీవల అకాల మరణం చెందిన పెద్దపల్లి మండలం రంగాపూర్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పిఆర్టీయుటిఎస్ సంఘ క్రియాశీలక సభ్యుడు కల్వల శ్రీనివాస్ కుటుంబానికి సంఘం తరపున చేయూతనందించారు. సంఘం రాష్ట్ర సంక్షేమ నిధి నుండి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు. మృతుని సతీమణి ధనలక్ష్మి కి ఆదివారం చెక్కును అందించారు.కల్వల శ్రీనివాస్ సంఘానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు కృష్ణమూర్తి, కానిగంటి శ్రీనివాస్, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, లక్కర్స్ రాములు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిలువేరు సదాశివ, నీలం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓల్లే శ్రీనివాస్, జిల్లా నాయకులు కాసార్ల శ్రీనివాస్, కజ్జం రాజు, దొమ్మటి రాజేందర్, కర్నె రాజు, తాళ్ల నరేందర్, సతీష్, పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ విస్తరణ అధికారి బదిలీ

**ప్రజాపక్షం/ముత్తారం :** సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ క్లస్టర్ పరిధిలో ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న హారిక బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ముత్తారం మండలంలోని మైదా బండ క్లస్టర్ పరిధిలో ఉద్యోగ నిర్వహణలో తనకు ఎంతో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ప్రతి వ్యవసాయ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తోడ్పడిన రైతు సోదరులకు, ఉన్నతాధికారులకు, సహోద్యోగులకు, ప్రజాప్రతినిధులకు,స్థానిక విలేకరులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైతుపై దురుసు ప్రవర్తనే బదిలీకి కారణమా..? ప్రజాపక్షం ఎఫెక్ట్ గత కొద్దిరోజుల క్రితమే మైదం బండ రైతు వేదికలో కేషనపల్లి గ్రామానికి చెందిన రైతుపై ఏఈఓ దురుసుగా మాట్లాడటంపై ఆ రైతు ఏఈఓ పై చర్యలు తీసుకోవాలంటూవిలేకరుల సమావేశంలో పలు మాట్లాడారు. ఈ వార్త కథనం ప్రజాపక్షం ప్రచురించింది.ఇది జరిగిన కొద్ది రోజులకే ఏఈఓ బదిలీ కావడం పట్ల రైతుపై దురుసుగా మాట్లాడిన ఏవో ను బదిలీ చేశారంటూ రైతులు చర్చించుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బిరూఎర్ మండలం లోని తుంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200809 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులను మరొక సారి వారి బాల్య జీవితాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి ప్రధానోపాధ్యాయులు చెరుకు రాజన్న,ఉపాధ్యాయులు ఎనగందుల కైలాసం, కందుకూరి శ్రీనివాస్, జీవన్,దోసారపు విజయ్, పొన్నమల్ల ప్రభాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, ఉపసర్పంచ్ శీలం లింగన్న హాజరయ్యారు.

## సత్తా చాటి ఇండియన్ ఆర్మీకి ఎంపిక

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన నాగంపేట్ నితిన్ భారత సైన్యం విడుదల చేసిన అగ్ని వీర్ మెరిట్ ఫలితాల్లో సత్తా చాటి ఇండియన్ ఆర్మీలో స్థానం సంపాదించాడు.చిన్నతనం నుండి చదువుల్లో క్రీడల్లో రాణిస్తున్న నితిన్ తన అన్న నాగంపెట్ నవీన్ గత సంవత్సరం ఏఆర్ కానిస్టేబుల్ కు ఎంపిక కాగా అన్నను ఆదర్శంగా తీసుకున్న నితిన్ అగ్ని వీర్ లో సత్తా చాటి పట్టుదలతో ప్రయత్నించి ఇండియన్ ఆర్మీకి ఎంపిక అయ్యాడు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు కొలువలు సాధించడంతో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేయగా ఆదివారం పలువురు నితిన్ ను అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ 'చేయూత' పింఛన్లు అందించాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తా రం మండల వ్యాప్తంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్క టరికీ చేయూత పథకం ద్వారా పింఛన్లు అందించాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షు టడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశా రు.ఆదివారం ఓడేడు గ్రామంలో ఆయన మీడియా టతో మాట్లాడారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం చేయూత పథ కం కింద కేవలం రెండు లక్షల మందికే పిం ఛన్లు ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేవలం 2 లక్షల మందికి మాత్రమే పరిమితం చేయకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేయూత పథకం కింద వికలాంగులకు రూ.6 వేలు,వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,గీత కార్మికులు ,చేనేత కార్మికులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.ఇచ్చిన హామీలను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఎన్నికల వాగ్దానం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ అన్నారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో మహిళ వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం రూ. 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో మహిళలు ఆర్థికంగా ,వ్యాపార పరంగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘ సభ్యులు ప్రతి నెల సమావేశాలు నిర్వహించుకోవడానికి రికార్డులు భద్రపరచుకోవడానికి భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మహిళల అభివృద్ధి సంఘాల బలోపేతం కోసం ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్య భవనాలు నిర్మించి మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మహిళలు ఆత్మ గౌరవంతో బతకడానికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన సూచించారు .సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళా సంఘ సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సంఘ భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సర్పంచ్ కాసం రాజశేఖర్ అన్నారు .ఈ భవనంతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సం తోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాపల్లి గంగన్న ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ ,ఉప సర్పంచ్ సంగెం రజిత తిరుపతి, వార్డు సభ్యులు బలిజపెల్లి తిరుపతి, కాసెట్టి తిరుపతి , మానాల వర్ణ , గుడ్ల పద్మ అంజయ్య,సిసి గంగాధర్,గ్రామ సంఘం అధ్యక్షురాలు లచ్చవ్వ , పద్మ, భాగ్యవ్వ, వివోఏలు ,మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## సేవా ప్రస్థానానికి ఘన వీడ్కోలు – దేవస్థానం ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన వకుళాభరణం రఘు ఆదివారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, శాలువాతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలో పదవి విరమణ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి (ఈఓ) ఎస్.అంజనారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి,వారి సేవలను కొనియాడారు.ఆయన మాట్లాడుతూ వకుళాభరణం రఘు తమ జీవితాన్ని స్వామి వారి సేవకు అంకితం చేసి,భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించడంతో పాటు వేద సంప్రదాయాల పరిరక్షణకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధి, ఆగమ శాస్త్ర పరిరక్షణ, భక్తులకు సక్రమమైన పూజా సేవలు "అందించడంలో" వారి పాత్ర ఎనలేనిదని అన్నారు.సేవే పరమో ధర్మః అనే స్ఫూర్తితో ఆయన అందించిన సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని, ఆయన అంకితభావం, నిబద్ధత, వినయపూర్వక సేవా దృక్పథం భక్తుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు.ఆంజనేయస్వామి వారి కృపాకటాక్షాలతో, ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో కూడిన ప్రశాంతమైన పదవీ విరమణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.అర్చక విభాగం తరపున ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, చిన్నరాము వస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. సహచర అర్చకులు, ఆలయ సిబ్బంది రఘు చేసిన సేవలను స్మరించుకుంటూ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈఓ) హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్,చెక్కిళ్ళ అశోక్ , ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేందర్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి,మారుతి ప్రసాద్,చిన్నరాము,ముఖ్య అర్చకులు లక్షణ ప్రసాద్,అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తుల సమక్షంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్నదాతగా పరిశే మురళి వ్యవహరించగా, వారి కుమారుడు పరిశే లింగమూర్తి ప్రతిమ దంపతులు వ్రత పూజల్లో కూర్చుని సాంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. వ్రత పూజల అనంతరం భక్తులందరికీ మహాప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాజుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి భోగ గంగాధర్, కార్యదర్శి భోగ రవి, పోప అధ్యక్షులు కట్ల రమేష్, యూత్ అధ్యక్షులు కటుకం మహేష్, పద్మశాలి సంఘం నాయకులు భోగ భూమయ్య, సిరిపురం మల్లేశం, కటుకం నర్సయ్య, కేశవులు, పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమం అంతా భక్తి నినాదాలతో, కోలాహలంగా సాగింది.

## బాసర ట్రిపుల్ ఐటిలో సత్తా చాటిన బీర్పూర్ మండల విద్యార్థులు

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీ ప్రవేశ పరీక్షలో చాట్ట చాటునవన విద్యార్థులు ప్రకటించిన త్రిబుల్ ఐటీ ఎంట్రన్స్ ప్రవేశ ఫలితాలలో బీర్పూర్ మండలం నుండి 13 మంది విద్యార్థులు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి ఎంపిక కావడం జరిగింది.జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ నుండి ముగ్గురు విద్యార్థులు ,జెడ్పిహెచ్ఎస్ నర్సింహులపల్లి నుండి ముగ్గురు విద్యార్థులు ,జెడ్పిహెచ్ఎస్ తుంగూర్ నుండి నలుగురు విద్యార్థులు, జెడ్పిహెచ్ఎస్ కొల్వాయి నుండి ముగ్గురు విద్యార్థులు, మొత్తం మండలం నుండి 13 మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ ప్రవేశపరీక్షలో ఎంపిక అయినందుకు బీర్పూర్ మండల విద్యాధికారి సిరుప నాగభూషణం మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు..

## నిరుపేద బాధితుడి వైద్యానికి రూ.1.27 లక్షలు విరాళాలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** కిడ్నీ వ్యాధితో పాటు గుండె, పక్షవాత సమస్యలతో బాధపడుతున్న నిరుపేద బాధితుడి వైద్య ఖర్చులకోసం సాయం అందించాలని ఓ సామాజిక సేవకుడు చేసిన ఫేస్ బుక్ పోస్ట్ కు స్పందించిన మిత్రులు రూ.1.27 లక్షలు సాయం అందించారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామానికి చెందిన ఎలిగేటి శ్రీధర్ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ భార్య కుమారుడిని పోషించేవాడు.కొన్ని సంవత్సరాల క్రితం రెండు కిడ్నీలు చెడిపోగా తన భార్య కిడ్నీని అమర్చారు.కొన్ని నెలల క్రితం గుండె సమస్య ఏర్పడడంతో పాటు పక్షవాతం సోకింది. వైద్య ఖర్చులకోసం భార్య హరిత తీవ్ర ఇబ్బందులు పడుతోంది. వీరి సమస్యను తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి మే 3 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం కోరాడు.ఎన్నారై మిత్రులు,ఇతర దాతలు స్పందించి బాధితుడి భార్య హరిత బ్యాంక్ ఖాతాకు రూ.1.27 లక్షలు విరాళాలు అందించారు.వాటిని ధర్మపురి తహసిల్దార్ శ్రీనివాస్,యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాధవ రావ్ చేతుల మీదుగా పంపిణీ చేయించాడు.

## ఇండియన్ ఆర్మీలో సత్తా చాటిన మల్యాల మండల యువకులు



**ప్రజాపక్షం /మల్యాల :** దేశ సేవ చేయాలనే సంకల్పంతోకష్టపడి చదివిన ఆ యువకులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆదివారం ప్రకటించిన ఇండియన్ ఆర్మీ సైనిక ఫలితాల్లో జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని పలు గ్రామాల యువకులు తమ సత్తా చాటారు.మల్యాల మండల కేంద్రం నుంచి ఇద్దరుయువకులు ఆర్మీకి ఎంపిక అయి గ్రామానికి వన్నె తెచ్చారు. గ్రామానికి చెందిన పొన్నం అజయ్,ఆదర్శ్ ఇద్దరితో పాటు తక్కల్లపెల్లి గ్రామానికీ చెందిన అరవింద్,అనిరుధ్,తాటి పెల్లి గ్రామానికీ చెందిన నల్లాల విజయ్ అనే ఐదుగురు యువకులు ఆర్మీకి ఎంపిక అయ్యారు.

## చేపల వేటకై కరెంటు వాడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలం లోని చిత్రవేణిగూడెం గ్రామానికి సంబంధించిన చిక్రం సాగర్ మరియు అదే గ్రామానికి చెందిన ఇంకో నలుగురు వ్యక్తులు శనివారం మధ్యాహ్నం కమ్మునూర్ శివారు లో గోదావరి నది లో చేపల వేట కై వెళ్లి , సమీప ట్రాన్స్ఫార్మర్ నుండి కరెంటు తీగలు వాడి చేపలు పట్టే క్రమం లో నిర్లక్ష్యంగా అజాగ్రతగా ఉండటం వల్ల కరెంటు సరఫరా ఉన్న తీగ పై జారి పడటం వల్ల చిక్రం సాగర్ మరణించినట్టు మృతుని భార్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బీరుపూర్ పోలీసులు తెలిపారు.నేర స్థలాన్ని జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్ పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం బాన్సువాడ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం 2 గం.ల ప్రాంతంలో సంగారెడ్డి జిల్లా నిజాంపేట్‌కు చెందిన తండ్రీ కొడుకులు ఇద్దరు బైకుపై బాన్సువాడ వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ వీరి బైకును ఢీకొనడంతో బైకుపై ఉన్న తండ్రీ కొడుకులు ఇద్దరు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో బైకు నడుపుతున్న వ్యక్తి దుర్గేష్‌కు కాళ్లు విరగగా, బైకు వెనకాల కూర్చున్న అతని తండ్రి దుర్గయ్య (62)కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయినట్లు స్థానికులు పేర్కొన్నారు. గాయాలపాలైన దుర్గేష్‌ను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

# ఆర్మీ జాబ్‌లో మెరిసిన కృష్ణ తేజ



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజూర గ్రామానికి చెందిన లోలం చిన్నయ్య వనితల తనయుడు ఇటీవల నిజామాబాద్‌లోని ఇందూర్ ఆర్మీ అకాడమీలో శిక్షణ పొంది పరీక్షలు రాసి లోలం కృష్ణతేజ 19 ఆర్మీ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యాడు. ఈర్మీ ఉద్యోగం రావడంతో కుటుంబ సభ్యులు , బంధువులు, అభినందనలు తెలపారు.

# ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువకులు



**ప్రజాపక్షం /బోథ్ :** బోథ్ మండల కేంద్రానికి చెందిన సిండేకర్ అమూల్, ఆకాష్, అక్షయ్ యువకులు భారత సైన్యంలోకొలువులు సాధించి బోథ్ పట్టణానికి గర్వకారణంగా నిలిచారని విడిసి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న అన్నారు. బీఆర్ఎస్ బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, వార్డ్ మెంబర్ వినయ్ శాలువాతో సత్కరించి అభినందించారు. మల్లెపూల విజయ్ కుమార్, ప్రభాకర్, కుషాల్‌లు యువకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలకు చెందిన 200001 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామన్నారు. పాఠశాలలో తాము గడిపిన క్షణాలను ఆచార్యులతో అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన మొదటి బ్యాచ్ అని విద్యార్థులు గర్వంగా చెప్పుకున్నారు.

# అగ్నివీర్‌కు పిట్లం నుండి ఏడుగురు ఎంపిక



**ప్రజాపక్షం/పిట్లం:** భారత సైన్యంలోని అగ్నివీర్‌కు పిట్లం మండలం నుండి మొత్తం 7 గురు యువకులు ఎంపికయ్యా రు. వీరిలో పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి రూమ్‌తాండాకు చెందిన ప్రభాకర్, పిట్లం మండలకేంద్రానికి చెందిన కిషోర్‌యాదవ్ ఎంపిక కాగా మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామం నుండి ఏకంగా 5 గురు యువకులు అగ్నివీర్‌కు ఎంపికై ఆదర్శంగా నిలిచారు. వారిలో వికాస్‌గౌడ్, మేదరి హన్మండ్లు, దొడ్ల శివ, కుమ్మరి అరవింద్, ఉమాన్‌లు ఉన్నారు. తమ గ్రామం నుండి యువకులు అగ్నివీర్‌కు ఎంపిక కావడం పట్ల చిన్నకొడప్‌గల్ గ్రామపెద్దలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భరతమాత సేవలో తరించే భాగ్యం అందరికీ రాదని, అలాంటి భాగ్యం తమ యువకులకు రావడం సంతోషంగా ఉందని వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# ఉద్యోగుల ప్రతిభకు పురస్కారాలు



**ప్రజాపక్షం / మందమర్రి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మందమర్రి ఏరియాకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో విశేష కృషి చేసినందుకు గాను వీరికి ఈ అవార్డులు దక్కాయి. మందమర్రి ఏరియాలో ఈ నెల 2న నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏరియా ఉన్నతాధికారుల సమక్షంలో వీరిని ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేయనున్నారు. మందమర్రి ఏరియా పరిధిలోని కేకే ఓసిపిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ అండ్ ఎం)గా విధులు నిర్వహిస్తున్న డి. సంతోష్ కుమార్ కార్పొరేట్ స్థాయి ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. సాంకేతిక నైపుణ్యం, ఉత్పాదకత పెంపులో ఆయన పోషించిన పాత్రకు గాను ఈ అవార్డు లభించింది. అదేవిధంగా కాసిపేట02 ఇంక్లైన్లో ఎస్డీఎల్/ఎల్హెచ్డీ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న బి. రాజ్‌కుమార్ గనిలో ప్రదర్శించిన ప్రతిభ, ఉత్పత్తి సాధనలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా ఏరియా స్థాయి ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. వీరి పనితీరు, అంకితభావం ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నతాధికారులు, సహోద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# రైతులకు ద్రోహం చేస్తున్న కేంద్ర పభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి



**ప్రజాపక్షం / లోకేశ్వరం :** సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా లోకేశ్వరం మండలంలో ప్రభుత్వ జనియర్ కళాశాల సమీపంలో పంట ధాన్యం ఆరబోసే కల్లం వద్ద ఏఐయుకేఎస్ (అఖిలభారత ఐక్య రైతు సంఘం) ఆధ్వర్యంలో ఎంఎస్పి ఆర్డర్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ , నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రైతులకు లాభదాయ ధరలు ఇస్తున్నట్లు ధరల కమీషన్ వారిస్తుంది. ఇది ఎంత మాత్రం వాస్తవం కాదు. ఎంఎస్పి ప్రకటించే ముందు రైతులు పెట్టిన పెట్టుబడిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదు స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం సి2 ప్లస్ 50% కలపాల్సి ఉండగా నామ మాత్రపు ఖర్చులను పరిగణలోకి తీసుకొని ఎంఎస్పీ నిర్వహించడం స్వామినాథన్ సిఫార్సును పక్కపెట్టడం దుర్మార్గమైన విషయం దేశ వ్యాప్తంగా నరేంద్రమోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సి2 ప్లస్ 50% నిర్ణయించాలని ఎస్కేయం తరపున డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చాంద్‌పాషా రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో అరుణాచలం, రామేశ్వరం యాత్ర

### జూన్ 5న నిర్మల్ నుండి సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్ళే భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సువర్ణావకాశం కల్పిస్తోంది. ఆర్టీసి నిర్మల్ డిపో ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన నిర్మల్ బస్టాండ్ నుండి అరుణాచలం, రామేశ్వరం క్షేత్రాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ యాత్ర బస్సు సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పండరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక యాత్ర బస్సు జూన్ 5వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలకు నిర్మల్ నుండి బయలుదేరి కాణిపాకం, అరుణాచలం, శ్రీరంగం, పళని, పాతాళశెంబు, ముధురై, రామేశ్వరం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనం ముగించుకుని తిరిగి జూన్ 10వ తేదీన నిర్మల్‌కు చేరుకుంటుందని ఆయన వివరించారు. ఈ యాత్రకు ఒకరికి పోను, రాను ప్రయాణ చార్జీ కలిపి రూ.7500 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సర్వీసులో కేవలం కొన్ని సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఆసక్తి గల భక్తులు ఆన్‌లైన్ ద్వారా tgsrtcbus.in వెబ్‌సైట్‌లో గానీ, లేదా నేరుగా నిర్మల్ బస్టాండ్ కౌంటర్‌లో గానీ సంప్రదించి తమ సీట్లను ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. మరిన్నీ వివరాల కోసం 9959226003, 7382842582 నెంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ పండరి తెలిపారు.



# మోరాయిస్తున్న బస్సులు

### పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ నేరడిగొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత వారం రోజులుగా మండలంలో ఆర్టీసీ బస్సులు తరచూ యోరాయిస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంస్థలో అద్దె ప్రాతిపదికన నడుస్తున్న ప్రైవేట్ బస్సుల నిర్వహణ లోపించడం, పల్లె వెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా, ఎక్స్‌ప్రెస్ బస్సులను పల్లె వెలుగులుగా తిప్పుతూ ట్రిప్పులను ఇష్టారాజ్యంగా మారుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రైవేట్ బస్సుల యజమానుల మాయాజాలం వల్లే గ్రామీణ ప్రాంతాల్లో ట్రిప్పులు సరిగ్గా నడవడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు.ఆర్టీసీ ఉన్నతాదికారులు స్పందించి, బస్సుల సర్వీసులను క్రమబద్దీకరించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికి ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా యువత చదవాలి



**ప్రజాపక్షం/తలమడుగు:** ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా యువతీ యువకులు కష్టపడి చదవాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అధికారి ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. అగ్నివీర్ ఫలీతాలలో ఇండియన్ ఆర్మీకి ఎంపికైన కజ్జర్ల గ్రామానికి చెందిన బుగుడాల రాంచరణ్, గవ్వల వంశీలను ఆదివారం ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన యువకులు ఇండియన్ ఆర్మీకి ఎంపిక కావడం హర్షణీయమన్నారు. మిగతా యువకులు, కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని, కష్టపడి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, బ్రహ్మం, గోవింద్, అనిల్, అశోక్, శంకర్, మున్నా, చందు, తిరుపతి, నవీన్ పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట వరం ఇందిరమ్మ ఇల్లు



**ప్రజాపక్షం/పిట్లం:** ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నిరుపేదలకు ఒక వరం వంటిదని పిట్లం గ్రామసర్పంచు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పిట్లం మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన ఇంటి నిర్మాణం చేపట్టుకుని గృహప్రవేశం చేసిన కుటుంబీకులను ఆయన శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సన్మానించి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు అవేజ్‌బేగ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బుర్రెం బాలరాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ మొరం దందా



మండలంలో జోరుగా అక్రమ రవాణా

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ మొరం దందా యథేచ్ఛగా సాగుతోంది. అక్రమార్కులు నెల రోజులుగా యథేచ్ఛగా ప్రభుత్వ భూములు, ప్రైవేటు స్థలాల్లో జేసీబీలతో తవ్వకాలు చేపట్టి మొరాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతుల్లేకుండా తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇప్పటికే ఖానాపూర్ మండలంలో ఇరుకురోడ్లు, వాహనాల రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వరుసగా తిరుగుతున్న మొరం ట్రాక్టర్లు ట్రాఫిక్ సమస్యను మరింత ధారుణం చేస్తున్నాయి. పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన రోడ్లపై ట్రాక్టర్ల రాకపోకలతో వాహన దారులకు, పాదాచారులకు అవస్థలు తప్పడం లేదు. పట్టణంలో ప్రధాన వీధుల గుండా వెళ్తున్న ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న మొరం దుమ్ముతో రోడ్ల పక్కన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చిన్నారులు, వృద్ధులు, వ్యాపారులకు శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

అక్రమ తవ్వకాలు, మొరం తరలింపు వ్యవహారం రోజూ బహిరంగంగానే జరుగుతున్నా అధికారులు స్పందించకోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు సమన్వయంతోచర్యలు తీసుకుంటే అక్రమ దందాకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలుచర్చించుకుంటున్నారు. అధికారులు స్పందించి అక్రమ మొరం తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మండలంలోని కుమురం భీం చౌరస్తా ప్రాంతంతో పాటు మస్కాపూర్ శివారు ప్రాంతమైన గంగాయిపేట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. పొద్దంతా రోజుకు 10 నుండి 20 ట్రాక్టర్లు 100 ట్రిప్పులకు పైగా మొరం తరలిస్తున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో అదే విధంగా మరోవైపు అర్థరాత్రి సైతం ఈ దంగా సాగుతుండటంతో దుమ్ముతో ఇబ్బంది పడుతున్నామని పట్టణ వాసులుపేర్కొంటున్నారు.

# గ్యాస్ ఒటిపి గోస.. ఆఫీసుల చుట్టూ తిరుగుడే..

## నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో నిత్యం నరకయాతన ,
## ఒటిపి వచ్చాక వెళ్తే... మీ గ్యాస్ అల్‌రెడీ డెవవరీ అని సమాధానం



**ప్రజాపక్షం / నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల్లో గల గ్రామీణ ప్రాంతాల్లోనూ అక్షరాలా కనిపిస్తున్నాయి. జిల్లాలోని గ్యాస్ సిలిండర్ తెచ్చుకోవడం ఇప్పుడు ఒక పెద్ద ప్రహసనంగా మారింది. వివిధ గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రవేశపెట్టిన ఓటీపీలు, ఈకేవైసీ నిబంధనల వల్ల సామాన్య ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడినా సాంకేతిక సమస్యల సాకుతో వినియోగదారులను వెనక్కి పంపుతుండటంతో గిరిజన జనం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈకేవైసీ కాలేదు, ఆఫీస్‌కు వెళ్ళండి, గ్యాస్ సిలిండర్ కోసం డెలివరీ బాయ్స్ దగ్గరకు వెళ్తే మీకే ఓటీపీ రాలేదు, వెంటనే మెయిన్ ఆఫీస్‌కు వెళ్ళండి అంటూ సిబ్బంది వినియోగదారులను తిప్పి పంపుతున్నారు. దీంతో నిర్మల్ జిల్లాలోని పల్లెల నుండి కూలీ పనులు వదులుకొని, వందల రూపాయల ఆటో చార్జీలు భరించి నిత్యం గ్యాస్ ఆఫీసుల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు. తీరా ఆఫీస్‌కు వెళ్తే సర్వర్లు పనిచేయడం లేదని, రేపు రావాలని నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని బాధితులు వాపోతున్నారు.

### ఓటీపీ వచ్చినా గ్యాస్ మాయం, పెద్ద స్కాం నడుస్తోందా ?

ఇదిలా ఉంటే, గ్యాస్ వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తున్న మరో విచిత్రమైన సమస్య జిల్లాలో వెలుగుచూసింది. అనేక కష్టాల తర్వాత ఒక వేళ మొబైల్‌కు ఓటీపీ వచ్చి దానిని పట్టుకొని డెలివరీ బాయ్ లేదా ఏజెన్సీ వద్దకు వెళ్తే మీ గ్యాస్ ఆల్‌రెడీ డెలివరీ అయిపోయింది. ఎవరో తీసుకున్నారు అని సమాధానం ఇస్తుండటంతో సామాన్యులు షాక్కు గురవుతున్నారు. ఓటీపీ మా ఫోన్‌కు వస్తే సిలిండర్ మరొకరికి ఎలా ఇస్తారు ? మా గ్యాస్ ఎవరు నొక్కేశారు ? అని వినియోగదారులు ఏజెన్సీ సిబ్బందిని నిలదీస్తున్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అంతర్గతంగా పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### నియమాలు సడలించాలి

మొబైల్ నెట్‌వర్క్ సరిగ్గా లేని లోతట్టు ఆదివాసి గూడేలు, గిరిజన తండాలు, గ్రామాల్లో ఇటువంటి కఠినమైన ఓటీపీ నిబంధనలు పెట్టడం వల్ల గిరిజన మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు ఓటీపీల తిప్పలు, మరోవైపు వచ్చిన ఓటీపీల గ్యాస్ మాయం కావడంపై గిరిజనులు మండిపడుతున్నారు. ఇర్మల్ జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలలో జరుగుతున్న ఈ గందరగోళంపై సమగ్ర విచారణ చేపట్టాలని, ఖానాపూర్, దస్తురాబాద్, కడెం, పెంబి, మామడ మండలాలలోని గిరిజన ప్రాంతాల్లో పాత పద్ధతితోనే సులువైన మార్గంలో గ్యాస్ పంపిణీ జరిగేలా చూడాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# వరి కొనుగోళ్లపై బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయి

## మానాల మోహన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కొనుగోళ్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయనం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న వరి కొనుగోళ్లపై గత మూడు నాలుగు రోజులుగా ఒకపక్క బీజేపీ మరోపక్క బీఆర్ఎస్ సంబంధించిన నాయకులు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధితో చేసిన పనిపై కేవలం ప్రజలను రైతులను తప్పుదోవ పట్టించాలన్న ఉద్దేశ్యంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తూ కల్లాల దగ్గరకు వెతుతూ బీజేపీ వాళ్లు రైతుగోసా అని బీఆర్ఎస్ వారు రైతులను గవర్నమెంట్ మోసం చేస్తుందని, ఈ విధంగా అసత్య ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత బహుశా ఇది ఐదవ సీజన్ కొనుగోలు చేస్తున్నామని ఈ ఐదు సీజన్లలో ఎప్పుడు కూడా రైతుకు ఇబ్బంది పరిస్థితి కలగకుండా చూస్తున్నామన్నారు. కొంత లారీల కొరతతో రైస్‌మిల్లర్ల ఇబ్బంది పెట్టిన సందర్భంగా కొంత ఇబ్బందైన మాట నిజమే కానీ ఎక్కడ రైతుకు మేము కొనుగోలు చేయమని కానీ గతంలో కేసీఆర్ చెప్పినట్లు వరి వేసుకుంటే ఊరే అని గాని ఇలాంటి మాటలు మా ప్రభుత్వం గానీ మా సిఎం గాని మాట్లాడిన సందర్భం లేదన్నారు.

# పది సప్లమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** జూన్ 5 నుంచి జూన్ 12 వరకు సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్స్ జూన్ 2026 దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదర్శ మహిళా విద్యాలయం, ఆర్‌టిసి బస్టాండ్, నిజామాబాద్, అలాగే జడ్పిహెచ్ఎస్ బాలుర ఆర్మూర్, అలాగే గర్ల్స్ హైస్కూల్, జూనియర్ కాలేజ్, రాకాసిపేట్, బోధన్ టౌన్‌లో పరీక్ష కేంద్రాలున్నాయి. ఇట్టి ఎగ్జామినేషన్ సెంటర్‌లలో పోలీసుశాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టు 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేదం, పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో జూన్ 5 నుండి జూన్ 12వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్సు సాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీచేసినట్టు తెలిపారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీసు కమిషనర్ తెలిపారు.

# ఎరువుల ధరలు తగ్గించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఎరువుల ధరలు తగ్గించాలి, రైతులకు సరిపడా ఎరువులు అందించాలని కన్వీనర్ నారాయణ అన్నారు. ఆదివారం ఎఐయుకెఎస్ అర్బన్ జిల్లా కన్వీనర్ కమిటీ సమావేశం కోటగల్లిలోఇన శ్రామిక భవన్‌లో విలేకరుల సమావేశంలో నారాయణ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలన్నారు. యూరియా సప్లయిపై ఫోన్ యాప్‌ను తొలగించాలని సకాలంలో రైతులకు సరిపోయేంత యూరియాను అందించాలన్నారు. సబ్సిడీపై ద్వారా రైతులకు సరిపోయేంత విత్తనాలు అందజేయాలన్నారు. రైతు మరణిస్తే ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమీషన్ నివేదిక ప్రకారం రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు.

# వెంకటాద్రిపేట్‌లో తాగునీటి సమస్యకు చెక్

## వినతిపత్రం అందిన వెంటనే కొత్తబోర్ పనులు ప్రారంభించిన గణేష్ చక్రవర్తి

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపేట్ 6వ వార్డు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మున్సిపల్ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది.కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని, కొత్త బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక కాలనీ వాసులు, పెద్దలు ఆదివారం నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీ వాసుల సమస్యను సానుకూలంగా విన్న వైస్ చైర్మెన్, నిమిషాల వ్యవధిలోనే స్పందించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే అక్కడ నూతన బోర్ ఏర్పాటు చేయాలంటూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, వినతిపత్రం అందుకున్న వెంటనే నేరుగా కాలనీకి చేరుకుని, నూతన బోర్ పనులకు కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ, వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి కొరత రాకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని ఎక్కడా సమస్యున్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ వార్డు సమస్యపై అత్యంత వేగంగా స్పందించి వెంటనే పనులు ప్రారంభించేలా చొరవ చూపినందుకు స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు వైస్ చైర్మెన్ గణేష్ చక్రర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# బిసి సెల్ అధ్యక్షుడి ఎన్నిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా మోర్తాడ్ గ్రామానికి చెందిన జక్కం అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నామీద నమ్మకంతో మోర్తాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు నా పదవికి న్యాయం చేస్తానని అశోక్ తెలిపారు. నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కిసాన్ కేత్ అధ్యక్షుడి ఎన్నిక

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బద్దం రాజశేఖర్ రెడ్డిని మోర్తాడ్ మండల కిసాన్ కేత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన అన్వేష్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కొరకు రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు.

# నేడు జాన్కంపేట్ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూముల కౌలుకు వేలం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి చెందిన జాన్కంపేట్ గ్రామ పరిధిలోని 9ఎకరాల 7గుంటల వ్యవసాయ భూమికి, ఠానాకలాన్ గ్రామ పరిధిలోని ఏడు ఎకరాల ఐదు గుంటల వ్యవసాయ భూమికి నేడు కౌలు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ భూముల ఒక్కు సంవత్సరానికి గాను కౌలుకు వేలం వేయడం జరుగుతుందని, దీనికి గాను వేలంలో పాల్గొనే రైతులు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈ కార్యక్రమం ఆయా గ్రామాల్లోని చావిడిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎడపల్లిలో కేంద్ర ప్రభుత్వ తీరుపై రైతుల ఆగ్రహం

## ఎంఎస్‌పి జీవో కాపీల దహనం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదని, ఇది అన్నదాతలను మోసం చేయడమేనని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు మండిపడ్డారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని అఖిల భారత ఐక్య రైతు సంఘం కార్యాలయం ఎదుట రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎంఎస్పి, ఆర్డర్ కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ పాల్గొని మాట్లాడారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/టేక్మాల్:** పేకాట ఆడుతున్న వ్యక్తు లపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని సర్మన్కుంట తాండా శివారులో శనివారం రాత్రి పేకాట ఆడుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.22,150 నగదు, సెల్ ఫోన్లు , 3 బైక్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.

## రేగోడ్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడ్ ఉన్నత పాఠశాలలో చదివిన 20192010 బ్యాచ్ విద్యార్థుల ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారుపూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనతరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు

## కొమురవెల్లి మల్లన్న ఆలయానికి ఏసి అందజేత..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామిని ఆదివారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ .సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులుతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వినియోగించేందుకు తన సొంత ఖర్చులతో ఏసీని ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,అలయ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజు న భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రా ంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నా రు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిఁచారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్ చారి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తా ళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, తీగల శంకర్, సతీష్ గౌడ్, కిరణ్ గుప్తా, చల్ల కుమా ర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

## జూన్‌లో కథ చెబుతా వింటారా కథల పోటీ

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హనుమకొండకు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వినూత్న ప్రయోగం చిన్నారులకు తెలుగు పట్ల మక్కువ పెంచాలని, అమ్మ భాష ఐన తెలుగు భాషని గౌరవించాలని, మరుగున పడుతున్న తెలుగు భాష సంస్కృతి ని వికసింపజేయాలనీ, తెలుగు భాష మీద పట్టు, పదాల కూర్పు, సమయస్ఫూర్తి, వాక్య నిర్మాణం, భాష సరళత, విలువలు, పద ధ్గారలత, చక్కని వ్యాఖ్యానం ఇవ్వన్నీ పెంపొందించే దిశగా కథ చెబుతా వింటారా అనే పేరుతొ కథలు చెప్పే పోటీని నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ లో ఈ పోటీ నిర్వహిస్తామని చిన్నారులు వారి పేరు వివరాలు 8143643337 నెంబర్ లో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. చిన్నారుల చేత ఇంట్లోనే 2 నిముషాలు నిడివి గల నీతి, విలువలు కలిగిన ఒక కథను చెప్పించి వీడియో తీసి వాట్సాప్ కు పంపగా ఎంపిక చేయబడిన చిన్నారులకు న్యాయ నిర్ణేతల ముందు పోటీ నిర్వహించబడుతుంది. 13 తరగతులు, 46 తరగతులు, 710 తరగతులు 1,2,3 విభాగలుగా పోటీ ఉంటుందని తెలిపారు.3 నిమిషాల వ్యవధిలో కథ చెప్పవలసి ఉంటుందని, నీతి, విలువలు, మంచిని పెంచేలా కథలు ఉండాలని,ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందించబడునని తెలిపారు. విజేతలకు బహుమతులు అందించబడతాయని, చెప్పే కథ వ్రాత ప్రతితో ఫోటో జత చేసి అందించాల్సి ఉంటుందని, ఎంపిక చేయబడిన చిన్నారుల కథలన్ని పుస్తకరూపంలో అచ్చు వేయబడతాయని తెలిపారు.

## అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఇటీవల అమెరికాలో తన కూతురు చదువు పూర్తి చేసుకొని డిగ్రీ పట్టా పొందిన సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయ న అమెరికాలోని కొన్ని ప్రదేశాలను పర్యటించారు. తిరిగి శనివారం రాత్రి స్వదేశానికి చేరుకున్నారు. హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్టులో ఆయన అడుగుపెట్టగానే గజ్వేల్, మెదక్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆదివారం మహిపాల్ రెడ్డికి స్వాగతం చెబు తూ పుష్పగుచ్చం అంద



జేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు కావేరి వెంకట రెడ్డి, జావిద్ పాషా, ధర్మేంద్ర ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లర్నింగ్ భవిష్యత్తులో విద్యకు కీలకం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఏఐ మరియు డిజిటల్ లర్నింగ్ భవిష్యత్ విద్యకు కీలకమని బీవీఆర్ఐటి డైరెక్టర్ డా॥ కే.లక్ష్మి ప్రసాద్, ప్రిన్సిపల్ డా॥ సంజయ్ దూబే, హెచ్ ఓ డి డా॥ దశరథ రామయ్య పేర్కొన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి కళాశాలలో బివిఆర్ఐటి ఆధ్వర్యంలో జేఎన్టీయూ హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన ఏఐ మరియు డిజిటల్ లర్నింగ్ వర్క్ షాప్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు భవిష్యత్ అవకాశాలపై అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ వర్క్‌షాప్ విజయవంతం కావ



డానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు అభినందనలు తెలియజేశారు. ఈ వర్క్‌షాప్‌లో మంగలి సాయికిరణ్, కోత చంద్రకళ వనరుల వ్యక్తులుగా వ్యవహరించి, కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ లెర్నింగ్ టూల్స్ మరియు వాటి అనువర్తనాలపై సవివరంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా స్పందించి, చురుకుగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## పిల్లల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా హనుమకొండలోని ఐడీఓసీ సముదాయంలో స్నేహ బాలికల పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని 12 మండలాల నుండి స్నేహ బాలికలు, ఉత్తమ ఉల్లాస్ అభ్యాసకురాలు, ఉత్తమ ఉల్లాస్ స్వచ్ఛంద కార్యకర్త, మహిళా సంఘాల అధ్యక్షులు, సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన బాలల పార్లమెంట్‌లో స్నేహ సంఘాల పురోగతి, ప్రస్తుత పరిస్థితులు, బాలల భద్రత, రక్షణ, పాఠశాలలు, గ్రామాల భద్రత, విద్య, పారిశుధ్యం – ఆరోగ్యం – రవాణా, సాధికారత తదితర అంశాలపై బాలికలు చర్చించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.పిల్లలు తమ గ్రామాలు, పాఠశాలలు, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో పాటు వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, సురక్షిత వాతావరణం కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అదనపు జిల్లా



గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వయోజన విద్య ఉప సంచాలకులు, పోలీసు శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.అధికారులు బాలికలు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధిలో బాలల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలను అభినందించారు.

## సబ్సిడీపై జనము విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చైర్మన్ రాజు యాదవ్

**ప్రజాపక్షం/రేగోడు:** రైతులు సబ్సిడి పై జనము విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పిఎసిఎస్ రాజు యాదవ్ అన్నారు ఆదివారం అన్నారు జనము ఒక బస్తా నలభై కిలోలు ఉంటుందని సబ్సిడి పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు రైతులు పట్టాదార్ పాస్ పుస్తం ఆధార్ కార్డు జిరాక్సతో తీసుకెళ్లాలని అన్నారు

## ట్రిపుల్ ఐటికి మోడల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/రేగోడు:** బాసర త్రిబుల్ ఐటీకి రేగోడ్ మండల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ గురునాథ్ ఆదివారం తెలిపారు మోడల్ పాఠశాలలో చదివిన హర్షవర్ధిని నిక్షిత విద్యార్థులు ఎంపికైనరు త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ అభినందించారు

## కొత్త హెల్త్ స్కీంతో గందరగోళం...

స్కీంపై ఉపాధ్యాయ,ఉద్యోగుల ఆగ్రహం...

1.5% నిర్బంధ కోతను వెనక్కి తీసుకోవాలి..

రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాస్

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం హెల్త్ కేర్ ట్రస్ట్ అమలు విధానంతో ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాలలో గందరగోళ పరిస్థితి నెలకొందని టిఎస్ సిపిఎస్ ఇయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జీతంలో1.5 శాతం నిర్బంధ కోతను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని,ముందస్తు సమాచారం స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా ఏకపక్షంగా ఉద్యోగుల బేసిక్ పే నుండి 1.5% నిర్బంధంగా జీతాల కోత విధించడాన్ని,ఈ పథకంలో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న సాంకేతిక వివక్షపై యూనియన్ వ్యతిరేకిస్తుందని తెలిపారు. హెల్త్ కార్డుల మంజూరు వాటి వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయలేదని అన్నారు. ఆసుపత్రులతో ఒప్పందాలు శూన్యమని,ఏ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందుతుందో స్పష్టమైన జాబితాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గందరగోళ పరిస్థితులను అదుపు చేసి ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ ముస్లాపూర్ విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక




**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు బాసరా IIITలో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని హెచ్ఎం రమేష్ అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులు 1. నేహా 2. నందు 3. దుర్గప్రసాద్ 4. భువనేశ్వరి 5. సాయికుమార్ 6. నవప్రసన్న 7. అంజయ్య ను అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని,భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను ప్రశంసిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.